క్లుప్తంగా

పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందిస్తున్న త్రినాథ్‌రెడ్డి

బిక్కవోలు: తొస్సిపూడి **ఎంపీపీ పాఠశాల** విద్యార్థులు పుస్తకాలు, **పెన్నులు పంపిణీ** చేశారు. శుక్రవారం వైఎస్సార్ **సీపీ గ్రామ అధ్య**క్షుడు నల్లమిల్లి త్రినాథ్‌రెడ్డి **తన సొంత ఖర్చు**లతో విద్యార్థులు, పెన్నులు **సమకూర్చి వాటిని** అందించారు. ఈ కార్య**క్రమంలోని మాజీ** సర్పంచి విస్సాకోటి సుబ్బారావు, **వైఎస్సార్** సీపీ నాయకులు కర్రి సుబ్బిరెడ్డి, **దార్వంపూడి** వెంకట కృష్ణారెడ్డి, **బుచ్చియమ్మ గంగ** అబ్బులు, తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

రంగంపేట: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందినట్టు ఎస్‌ఐ పి.విజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం రాత్రి ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని పాత వీరంపాలెం గ్రామం శివారులో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు సమాచారం అందడంతో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా గుర్తు తెలియని వ్యక్తి పూర్తిగా కాలిపోయి ఉన్నాడని స్థానికులు కూడా గుర్తుపట్టకపోవడంతో గ్రామ వీఆర్వో లీలావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

ఆయిల్‌పామ్ రైతుల సమస్యలపై నేడు సమావేశం

రంగంపేట: వడిశలేరు శివారు ఏడీబీరోడ్డు పక్కన ఉన్న గన్ని వ్యవసాయ క్షేత్రంలో శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు ఆయిల్ పామ్ రైతుల సమస్యలపై జిల్లాస్థాయి సమావేశం జరగనున్నట్టు జిల్లా ఆయిల్‌పామ్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెండ్యాల సత్యనారాయణమూర్తి, మండల బీజేపీ అధ్యక్షుడు ఎం.సాయిరామ్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగులో రైతులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి రాష్ట్ర కిసాన్‌మోర్చా అధ్యక్షుడు చిలుకూరి కుమారస్వామి, ఉపాధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, జిల్లా కిసాన్‌మోర్చా నాయకుడు సత్యకుమార్, అనపర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి ఎమ్ఎస్ఆర్‌కే రాజు తదితరులు హాజరవుతారన్నారు. జిల్లాలోని ఆయిల్‌పామ్ రైతులందరూ హాజరవ్వాలని కోరారు.

నారా భువనేశ్వరి పరామర్శ

బిక్కవోలు: నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మాజీ సీఎం చంద్రబాబు భార్య నారా భువనేశ్వరి గ్రామంలోని రొక్కల రాణి కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల రొక్కల రాణి గుండెపోటుతో మృతిచెందారు.
సీతానగరం: గుండెపోటుతో మరణించిన కాటవరానికి చెందిన దాసరి హరిప్రసాద్ కుటుంబ సభ్యులను భువనేశ్వరి పరామర్శించి నగదు చెక్కును అందించారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకట రమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



బిక్కవోలు మండల పరిషత్ వద్ద జెండాకు వందనం చేస్తున్న అధికారులు, నాయకులు



పెదపూడి తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన తహసీల్దార్



రంగంపేట మండల పరిషత్ వద్ద జెండా ఎగురవేసిన ఇన్‌చార్జి ఎంపీడీఓ వెంకటేశ్వరరావు

మువ్వన్నెల జెండా రెపరెపలు

- వాడవాడలా గణతంత్ర వేడుకలు
- మహాత్మా గాంధీ, అంబేడ్కర్‌లకు ఘన నివాళి



అనపర్తి ప్రాంతీయ ఆసుపత్రిలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: గణతంత్ర దినోత్సవాన్ని గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించారు. ఎక్కడికక్కడ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. రాజానగరం, అనపర్తి నియోజకవర్గాల్లో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాలు, కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, కార్మిక సంఘాల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధులు, జాతీయ నాయకుల సేవలను గుర్తు చేసుకున్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజ్యాంగ స్ఫూర్తితో రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. అనంతరం ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు, సిబ్బందికి ఎమ్మెల్యే చేతులమీదగా ప్రశంసాపత్రాలు అందజేయడంతోపాటు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ డేవిడ్ రతన్‌లను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా స్థానిక గ్రామ సచివాలయం-1 వద్ద జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, సర్పంచ్ వారా కుమారి, ఏరియా ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ టి.రామగురెడ్డి, రాష్ట్ర రెడ్డి, భట్రాజుల కార్పొరేషన్ డైరెక్టర్లు సత్తి రామకృష్ణారెడ్డి, షణ్ముఖి చిట్టిరాజు, వ్యవసాయ సలహామండలి చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు నల్లమిల్లి మురళీమోహనబాలకృష్ణారెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి, బండారు శ్రీనివాసరావు, పాదూరి డేవిడ్‌రాజు, ఎస్ఎస్, పంచాయతీ కార్యదర్శి మల్లిడి విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

పెదపూడి మండలంలో..

పెదపూడి: మండలంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభాష్ జెండా వందనం చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఎం.సత్యనారాయణరెడ్డి పంచాయతీరాజ్ విభాగంలో పని చేస్తున్న 8 మందికి ఉత్తమ సేవ పురస్కారాలు అందజేశారు. ఉత్తమ కార్యదర్శులుగా జి.త్రినాథ్, బి.ప్రసన్నకుమార్, టి.తరుణ్, ఎం.చిన్ని, ఎస్.వీరస్వామి, లక్ష్మీనారాయణ, ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌గా పి.వేణుగోపాల్ తదితరులకు ఎంపీపీ కేతా తులసి చేతుల మీదుగా బంగారు పతకాలు వేసి శాలువాలు కప్పి, ప్రశంస పత్రం అందించి సత్కరించారు. ఎంపీడీఓ వీవీ సాయిబాబు, ఎంఈఓ-1 వెంకటేశ్వరరావు, ఎంఈఓ-2 సత్యనారాయణ, ఆర్ఐ త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

బిక్కవోలు మండలంలో..

బిక్కవోలు: మండలంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ పోసిబాబు జెండా ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ జేఏ **ఝాన్సీ జెండా ఎగుర వేశారు. జిల్లా మహిళ సంక్షేమ సంఘం చైర్మన్ రొంగల పద్మావతి, స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై పి.బుజ్జిబాబు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అయా గ్రామ వలంటీర్ల, సచివాలయం సిబ్బంది, వీఆర్వోలు, నాయ**కులు తదితరులు పాల్గొన్నారు.

రంగంపేట మండలంలో..

రంగంపేట: మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎం.వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించగా ముఖ్య అతిథిలుగా హాజరైన జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, ఎంపీపీ రిమ్మలపూడి శ్రీదేవి జాతి నేతల చిత్రపటాలకు పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి తహసీల్దార్ ఎం.దొరకయ్య, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ పి.విజయ్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద ఏఈ సీహెచ్ నాగేశ్వరరావులు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, ఏపీఓ జి.వెంకటేశ్వర్లు ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జెండా మురిసే.. స్ఫూర్తిని పంచే



ఆదికవి నన్నయ యూనివర్సిటీలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన వీసీ ఆచార్య పద్మరాజు

రాజానగరం/ మధురపూడి/ సీతానగరం: దేశభక్తి వెల్లివిరిసింది.. జాతీయ జెండా మురిసింది.. నేటితరంలో స్ఫూర్తిని నింపింది.. దేశానికి రాజ్యాంగాన్ని ప్రసాదించిన మహనీయులను స్మరించుకుంటూ గణతంత్ర దినోత్సవాన్ని రాజానగరం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల జీవితాలను తెలుసుకుని, నేటితరం వారి బాటలో పయనించాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. యూనివర్సిటీ ఎస్టేట్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ బొమ్మన సత్యనారాయణను సన్మానించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ పాల్గొన్నారు. రాజానగరం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎం.సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎస్.పవన్‌కుమార్, పోలీసు స్టేషన్ వద్ద సీఐ కాశీవిశ్వనాథ్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు మందారపు వీర్రాజు పాల్గొన్నారు. నామవరంలోని భారతీయ విద్యా భవన్‌లో ప్రాంతీయ విద్యాశాఖాధికారి జేఏ స్ఎస్ మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశభక్తిని చాటేవిధంగా విద్యార్థులు ఆలపించిన గీతాలు అలరించాయి. హెచ్ఎం వీరేంద్రనాథ్ పాల్గొన్నారు. దివాన్‌చెరువులోని ఏపీ ఫారెస్ట్ అకాడమీలో డైరెక్టర్ పీవీ ఉదయ్‌భాస్కర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులు టి.చక్రపాణి, బి.దివ్యజ్యోతి, జీవీ పద్మజ, దామోదర్, వెంటకలక్ష్మిలకు పురస్కారాలు అందజేశారు. కోరుకొండ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు జరిగాయి. మధురపూడి విమానాశ్రయంలో టెర్మినల్ భవనం ఎదురుగా జాతీయ జెండాను ఎయిర్‌పోర్టు డైరెక్టర్ ఎస్.జ్ఞానేశ్వరరావు ఆవిష్కరించారు. అసిస్టెంట్ కమాండెంట్ ప్రసాదరావు పాల్గొన్నారు. కాపవరంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ పీఎస్ నరేష్‌కుమార్, కోరుకొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పాపారావు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు, మండల విద్యాశాఖాధికారి కుశలవ దొర, ఎస్ఈఆర్ జీఎస్ ఏపీఓ భ్రమరాంబ, ఈఓపీఆర్డీ మహేశ్వర ప్రతాప్ పాల్గొన్నారు.

- సీతానగరం మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రమేష్, ఎంఈఓలు కె.స్వామినాయక్, టి.ముత్యాలు, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, పార్టీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, మండల ఆర్బీకే చైర్మన్ వలవల వెంకట్రాజు, ఎంపీటీసీ వెన్నెల అప్పలనాయుడు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పొగిరి కృష్ణారావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చిట్టిబాబు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై టి.రామకృష్ణ, కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో ట్రస్ట్ ప్రతినిధి సుశీల జాతీయ పతాకాలను ఎగురవేశారు.



కాపవరం ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



నామవరం బీవీబీలో విద్యార్థుల నృత్య ప్రదర్శన



విమానాశ్రయంలో జెండాకు వందనం చేస్తున్న జ్ఞానేశ్వరరావు



దివాన్‌చెరువులో మాట్లాడుతున్న ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ ఉదయ్‌భాస్కర్



సీతానగరం మండల పరిషత్ కార్యాలయం వద్ద..

మేలు చేసిన పార్టీనే గెలిపించండి

- చంద్రబాబు హామీలను నమ్మి మోసపోవద్దు
- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



పందలపాకలో ఆసరా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

బిక్కవోలు: మహిళలకు మేలు చేసిన పార్టీకే మద్దతు ఇవ్వాలని, చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మి మళ్లీ మోసపోవద్దని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన బిక్కవోలు, ఊలపల్లి, పందలపాక, తొస్సిపూడి గ్రామాల ఆసరా లబ్ధిదారులకు నాలుగో విడత రుణమాఫీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటిల్లపాదికీ ఆర్థిక భరోసా అందించిన మహిళలను అందలం ఎక్కించిన ప్రభుత్వం వైఎస్సార్ సీపీ అన్నారు. అక్క చెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఆసరా పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బిక్కవోలు గ్రామంలో 311 సంఘాలకు గాను 3,085 సభ్యులకు రూ.2,76,51,000, ఊలపల్లి గ్రామంలో 151 సంఘాలు గాను 1,485 సభ్యులు రూ.1.69 కోట్లు, పందలపాక గ్రామంలో 184 సంఘాలకు గాను 1,795 సభ్యులకు రూ.1.57 కోట్ల, తొస్సిపూడి గ్రామంలోని 80 సంఘాలకు గాను 785 సభ్యులకు రూ.69 లక్షల రుణమాఫీ వారి ఖాతాల్లో జమ అయ్యిందన్నారు. అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలోని జిల్లా మహిళా సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్ రొంగల పద్మావతి, ఎంపీపీ కొవ్వూరి జ్యోతిర్మయి, బిక్కవోలు సర్పంచి సరెళ్ల సుమలత, ఉప సర్పంచి డాక్టర్ జంగా మురళీకృష్ణారెడ్డి, ఊలపల్లి సర్పంచి బండారు రమ్య, పందలపాక సొసైటీ అధ్యక్షుడు సత్తి హరిప్రసాద్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ డాక్టర్ కిలపర్తి సత్యనారాయణ, ఎంపీటీసీ మచ్చా పాప, తొస్సిపూడి వైఎస్సార్ సీపీ గ్రామశాఖ అధ్యక్షుడు నల్లమిల్లి త్రినాథరెడ్డి, ఉపసర్పంచి దార్వంపూడి వీర వెంకట రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దివాన్‌చెరువులో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా
- దివాన్‌చెరువులో గడప గడపకూ..

రాజానగరం: పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. దివాన్‌చెరువు- 2 గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి, నాలుగున్నరేళ్ల నుంచి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ మేరకు అందాయి, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఏ ఏ కుటుంబానికి ఎంత ప్రయోజనం చేకూరిందనే విషయాన్ని కరపత్రాల ద్వారా వివరించారు. రాష్ట్రంలో ప్రజలంతా బాగుండాలని, పేదరికంతో ఎవరూ బాధపడకూడదనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 'నవరత్నాలు' పేరుతో సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే రాజా అన్నారు. మునుపెన్నడూ లేని అభివృద్ధి నేడు కళ్లెదుట కనిపిస్తుందన్నారు. గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధించాయన్నారు. స్థానిక సమస్యలు సచివాలయాల ద్వారా ఎప్పటికప్పుడు పరిష్కారం అవుతున్నాయన్నారు. ఈ గ్రామంలో రూ.2.86 కోట్లతో సీసీ, గ్రావెల్ రోడ్లు, రూ. 40 లక్షలతో సీసీ డ్రైన్లు నిర్మించామన్నారు. రూ.1.80 కోట్లతో దివాన్‌చెరువు కూడలి నుంచి శ్రీరామపురం వెళ్లే రోడ్డు ఇరువైపులా పక్కా డ్రైన్లు అభివృద్ధి చేశామని అన్నారు. ఈ అభివృద్ధిని చూసి ప్రజలు వచ్చే ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెదవెంకన్న, పార్టీ మండల కన్వీనర్ దూలం పెద్ద, మాజీ కన్వీనర్ మందారపు వీర్రాజు, నాయకులు గంగిశెట్టి సోమేశ్వరరావు, వేమగిరి కృష్ణ, మెట్ల ఏసుపాదం, పలివెల స్వామి, యర్రంశెట్టి ధర్మరాజు, మార్గాని శ్రీను, పీటర్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ మాధవీలత చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న మండల వ్యవసాయాధికారి సూర్యరమేష్, బండి మంగ, జయరాజు, పెదపాటి రమేష్‌బాబు (డాక్టర్‌బాబు), డాక్టర్ సత్యం రమేష్‌బాబు, బర్రే పద్మజ్యోతి, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ ఝాన్సీ, తహసీల్దార్ దొరకయ్య, అనపర్తి ఎస్ఎఫ్ఓ జె.శ్రీనివాసరెడ్డి

ఉత్తమ సేవలకు పురస్కారం

సీతానగరం: మండలంలో ఉత్తమ సేవలు అందించిన పలువురికి సేవా పురస్కారాలు వరించాయి. శుక్రవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాజమహేంద్రవరంలో కలెక్టర్ మాధవీలత చేతుల మీదుగా మండల వ్యవసాయాధికారి కె.సూర్యరమేష్, పీహెచ్‌సీ ఎంపీహెచ్ఏఎఫ్ బండి మంగ, వైఎస్సార్ క్రాంతి పథం అక్కౌంటెంట్ ఎస్.జయరాజు, మదర్‌థెరిసా సేవా సమితి వ్యవస్థాపకుడు పెదపాటి రమేష్‌బాబు (డాక్టర్‌బాబు), ఇండియన్ రెడ్‌క్రాస్ లైఫ్ మెంబర్ డాక్టర్ సత్యం రమేష్‌బాబు, సచివాలయ ఏఎన్ఎమ్ బర్రే పద్మజ్యోతిలకు పురస్కారాలు అందించారు. వీరిని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పార్టీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, ఉభయ గోదావరి జిల్లాల వైఎస్సార్ సీపీ యువజన విభాగం కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ తదితరులు అభినందించారు.

మండలంలో అవార్డు గ్రహీతలు

బిక్కవోలు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రభుత్వం గుర్తించి వారి అవార్డు అందించారు. ఎంపీడీవో జేఏ ఝాన్సీ, డిప్యూటీ తహసీల్దార్ బి.కృష్ణ, వీఆర్వో మహ్మమద్ రాజా, బిక్కవోలు ఇరిగేషన్ అధికారి జి.భవాని తదితరులు అవార్డులు అందుకున్నారు.

రంగంపేట: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన రంగంపేట తహసీల్దార్ ఎం.దొరకయ్య జిల్లా స్థాయి పురస్కారానికి ఎంపికయ్యారు. రాజమహేంద్రవరంలో కలెక్టర్ కె.మాధవీలత, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ తేజ్‌భరత్ చేతుల మీదుగా ఆయన అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు.



ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న మోహన్‌రెడ్డిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి



ఉత్తమ అవార్డు స్వీకరిస్తున్న రాజానగరం విద్యుత్ సబ్ స్టేషన్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం

మధురపూడి: విశిష్ట సేవలకు గాను కోరుకొండ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాదే హరిబాబు ప్రసంసా పత్రాన్ని అందుకున్నారు. రాజమహేంద్రవరంలో కలెక్టర్ మాధవీలత చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన ఆయన్ని తహసీల్దార్ పాపారావు, డిప్యూటీ తహసీల్దార్ నరేష్ తదితరులు అభినందించారు.

అనపర్తి: మండలంలోని కొప్పవరం గ్రామ సర్పంచ్ కర్రి బుల్లిమోహన్‌రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న పలువురు అధికారులు, సిబ్బంది శుక్రవారం కలెక్టర్ కె.మాధవీలత చేతులమీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు. బుల్లిమోహన్‌రెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా అనపర్తి అగ్నిమాపకశాఖాధికారి జె.శ్రీనివాసరెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ సబ్‌రిజిస్ట్రార్ కె.శ్రీరామకృష్ణ నరసింహారావు, అనపర్తి పాతవూరు విద్యుత్ సబ్ స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్ కురసాల జ్యోతికుమార్ కూడా పురస్కారాలు అందుకున్నారు.

రాజానగరం: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న వైవీఎస్ సుబ్రహ్మణ్యానికి ఉత్తమ అవార్డు లభించింది. రాజమహేంద్రవరంలోని ఏపీఈపీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ టీవీఎస్ఎన్ మూర్తి నుంచి ఆయన అవార్డు స్వీకరించారు.

భయం భయంగా ప్రయాణం

మధురపూడి: అటుగా ప్రయాణమంటేనే ప్రజలు హడలెత్తిపోతున్నారు. కోరుకొండ మండలం బూరుగుపూడి నుంచి గుమ్ములూరు వెళ్లే రోడ్డులో పుష్కర కాలువపై తూము ప్రమాదాలకు నిలయంగా మారింది. రాత్రి సమయాల్లో మరింత ఇబ్బందిగా ఉంటోంది. మలుపు, ఆపై తూము ఉండడం ప్రమాదాలు తెచ్చిపెడుతోంది. ఇటీవల ఓ మోటార్ సైకిలిస్ట్ తూమును ఢీకొనడంతో గాయాలయ్యాయి. ఇక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రమాదాలకు నిలయంగా మారిన బూరుగుపూడి- గుమ్ములూరు రోడ్డు